క్లుప్తంగా

రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం


విత్తనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్‌రూరల్: రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మండలంలోని కాట్నపల్లిలో మంగళవారం నిర్వహించిన నాణ్యమైన విత్తనం–రైతన్నకు నేస్తం.. విత్తు కొద్దీ పంట కార్యక్రమంలో ఎమ్మెల్యే విత్తనాలు పంపిణీ చేశారు. కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం తయారు చేసిన నాణ్యమైన వరి రకాలను ఒక్కో రెవెన్యూ గ్రామంలోని ముగ్గురు అభ్యుదయ రైతులకు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏఎంసీ చైర్మన్ ప్రకాశ్‌రావు, సింగిల్ విండో చైర్మన్ మోహన్‌రావు, ఏఈవోలు పద్మ, రాజు, ప్రశాంత్, రవితేజ, స్వప్న, సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

పల్లెల్లో వసతుల కల్పనే కాంగ్రెస్ ధ్యేయం


పనులు ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, ఏఎంసీ చైర్మన్ తిరుపతిరెడ్డి

కాల్వశ్రీరాంపూర్: పల్లెల్లో మౌలిక వసతుల కల్పనే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయమని మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని మడిపెల్లి, ఆశన్నపల్లె గ్రామాల్లో మంగళవారం సీసీరోడ్డు పనులను వారు ప్రారంభించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ సర్పంచులు మంద వెంకన్న, మాదాసు సతీశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, నాయకులు గాజుల మోహన్, రాజిరెడ్డి, సంజీవులు పాల్గొన్నారు.

6న మునీర్ సంస్మరణ సభ

గోదావరిఖని: ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన ఎర్రసూరీడు మునీర్ అని అఖిల పక్ష కమిటీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 6న నిర్వహించే మునీర్ సంస్మరణ సభ స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు సంస్మరణ సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, అక్షర ఫౌండేషన్ అధ్యక్షుడు మాదాసి రామ్మూర్తి, బీజేయూ జాతీయ నాయకుడు ఎం.వంశీ, గోదావరిఖని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పూదరి కుమార్, హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నారాయణ, టీబీజీకేఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పోలాడి శ్రీనివాసరావు, సీఐటీయూ రాష్ట్ర నాయకులు నరహరి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ, ఐఎఫ్‌టీయూ జాతీయ కార్యదర్శి కె.విశ్వనాథ్, టీయూసీఐ రాష్ట్ర నాయకుడు తోకల రమేశ్, సింగరేణి ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ పులిమోహన్, అరసం రాష్ట్ర కార్యదర్శి ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, ప్రజా నాట్యమండలి నాయకుడు రాజయ్య, మాల మహానాడు మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ కుమార్, అంబేడ్కర్ విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు లక్ష్మయ్య, నాయకులు సత్యనారాయణరెడ్డి, రాజమౌళి, శంకర్, సంతోష్ పాల్గొన్నారు.

గోరక్షణ చట్టం అమలు చేయాలి

పెద్దపల్లిరూరల్: సంపూర్ణ గోరక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు మంగళవారం అడిషనల్ కలెక్టర్ వేణుకు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ గోరక్షక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలన్నారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నాగుల మల్యాల సత్యం, బాధ్యులు రాజకుమార్, రమేశ్, మురళీమోహన్, శ్రావణ్, రవి, అంజనేయులు ఉన్నారు.

ఉపాధిహామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక


ప్రజావేదిక నిర్వహిస్తున్న అధికారులు

కమాన్‌పూర్: మండలంలోని 9గ్రామాల్లో జరిగిన ఉపాధిహామీ పనులపై మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో సోషల్ ఆడిటింగ్ అధికారులు సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. మండలంలో గతేడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది మార్చి వరకు జరిగిన పనులపై సోషల్ ఆడిట్ బృందం సభ్యులు నివేదిక తయారు చేసి అధికారులకు వివరించారు. మొత్తం రూ.కోటి 50లక్షల 73,780 పనులు జరగగా కూలీలకు వేతనాలు రూ.కోటి 46లక్షల 1598, మెటీరియల్‌కు రూ.4లక్షల72వేల 182 చెల్లించినట్లు వెల్లడించారు. రూ.4,273 రికవరీ చేయాలని ఆదేశించారు. డీఆర్‌డీవో కాళిందిని, ఎంపీడీవో లలిత, ఏపీవో లావణ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో రామగుండం

- ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్

జ్యోతినగర్: రాష్ట్రంలో రామగుండం ప్రాంతం అభివృద్ధి పథంలో పయనిస్తోందని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. ఎన్టీపీసీ రామగుండం టీటీఎస్ ఉద్యోగ వికాస కేంద్రం మిలీనియం హాలులో మంగళవారం అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ, ఎన్టీపీసీ, ఆర్‌ఎఫ్‌సీఎల్, సింగరేణి సంస్థ ఉన్నతాధికారులు, రెవెన్యూ, మున్సిపల్, పోలీసు, ట్రాఫిక్, హెచ్‌కేఆర్ సంస్థలతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు పేర్కొన్నారు. అధికారులు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే దిశగా పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్యగౌడ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

భూభారతితోనే సత్వర పరిష్కారం

రామగుండం: ఎన్నో ఏళ్లుగా పేరుకుపోతున్న భూసమస్యలను భూభారతితో పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ అన్నారు. మంగళవారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని మల్యాలపల్లి, అంతర్గాం మండల పరిధిలోని ఎగ్లాస్‌పూర్, టీటీఎస్ అంతర్గాం, అంతర్గాం గ్రామాల్లో నిర్వహించిన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. రామగుండం, అంతర్గాం తహసీల్దార్లు దత్తు ప్రసాద్, తూం రవీందర్‌పటేల్, కాంగ్రెస్ ప్రతినిధులు హాజరయ్యారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

రామగుండం: రామగుండం బైపాస్ రోడ్డు ఎదుట రామునిగుండాల కొండపై స్వయంభూగా వెలిసిన శ్రీధనుర్బా రామాంజనేయుడిని మంగళవారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్–మనాలిఠాకూర్ దంపతులు దర్శించుకున్నారు. ప్రతీవారం ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కాగా అదే ప్రాంతంలో 108 అడుగుల భారీ పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ నిర్మాణ పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు క్షేత్ర పరిశీలన చేస్తూ పలు సూచనలు, సలహాలిస్తున్నారు.

నిరుపయోగంగా విద్యుత్ స్తంభాలు

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ప్రగతి నగర్‌లో విద్యుత్ లూజ్ తీగలను సరి చేయడానికి వేసిన విద్యుత్ స్తంభాలు కొన్ని నెలల నుంచి నిరుపయోగంగా ఉన్నాయి. వంద మీటర్ల దూరంలోనే స్తంభాలకు తీగలు ఏర్పాటు చేయలేదు. దీంతోపాటు గృహాలకు 100మీటర్ల దూరం నుంచి సర్వీస్ తీగలతో విద్యుత్ సరఫరా చేసుకుంటున్నా పట్టించుకోవడం లేదని ప్రగతినగర్ వాసులు పేర్కొంటున్నారు.



నాణ్యమైన విత్తనం.. రైతన్నకు నేస్తం


మంథని: విత్తనాలు పంపిణీ చేస్తున్న అధికారులు


కాల్వశ్రీరాంపూర్ రైతువేదిక కార్యాలయంలో..

మంథని: నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంథని మండలంలోని 32 రెవెన్యూ గ్రామాల్లో గ్రామానికి ముగ్గురు చొప్పున రైతులకు విత్తనాలు పంపిణీ చేసినట్లు మంథని వ్యవసాయ సహాయ సంచాలకులు అంజలి తెలిపారు. విత్తనాల వినియోగంపై ఏఆర్‌ఎస్ సైంటిస్ట్ మధుకర్ రావు రైతులకు వివరించారు.

జూలపల్లి: మండలంలోని తెలుకుంట రైతువేదికలో నాణ్యమైన విత్తనాలు అగ్రికల్చర్ రీసెర్చ్ కేంద్రం కరీంనగర్ అసిస్టెంటు ప్రొఫెసర్ శ్రావణి పంపిణీ చేశారు. మండల వ్యవసాయాధికారి ప్రత్యూష, ఏఈవోలు కిరణ్మయి, రాకేశ్, శ్రీవాణి ఉన్నారు.

ధర్మారం: మండలంలోని బొట్లవనపర్తి రైతువేదికలో ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లానాయక్, ఏడీఏ శ్రీనాథ్ రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి రైతుభవన్‌లో కూనారం, పెద్దపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రజనీకాంత్ సమక్షంలో విత్తనాలు అందజేశారు. అంతర్గాం మండల వ్యవసాయాధికారి కల్వల సతీశ్, ఏఈవోలు రమేశ్, హరీశ్ ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో నాణ్యమైన కూనారం సన్నాలు పంపిణీ చేశారు. సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్త విజయభాస్కర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, ఏవో నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి: మండల పరిధిలోని రైతులకు నాణ్యమైన విత్తన ప్యాకెట్లను పంపిణీ చేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త రజనీకాంత్, మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్, ఏఈవోలు శశిధర్, యోజన, సుష్మ పాల్గొన్నారు.

ముత్తారం: ముత్తారంలోని రైతువేదిక కార్యాలయంలో మండల వ్యవసాయాధికారి జింక అనూష, పీఏసీఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావుతో కలిసి విత్తనాలను పంపిణీ చేశారు. కరీంనగర్ ఏఆర్‌ఎస్ సైంటిస్ట్ మధూకర్‌రావు, ఏఈవోలు మనీషా, శ్రీలేఖ, హారిక పాల్గొన్నారు.

రామగిరి: మండలంలోని రత్నాపూర్ రైతువేదికలో మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందజేశారు. కరీంనగర్ డాట్ సెంటర్ కోఆర్డినేటర్ మదన్‌మోహన్‌రెడ్డి, ఏఈవోలు అరవింద్, మౌనిక, నవీన్ పాల్గొన్నారు.

ప్రధానిని కలిసిన జాతీయ ఎస్సీకమిటీ సభ్యుడు


ప్రధానితో వడ్డేపల్లి రాంచందర్

గోదావరిఖని: భారత ప్రధాని నరేంద్రమోడీని జాతీయ ఎస్సీకమిటీ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ మంగళవారం ఢిల్లీలో కలిశారు. మర్యాద పూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

బీఎంఎస్ ఆర్జీ–2 ఏరియా సెక్రటరీగా గట్టు శ్రీనివాస్


నియామక పత్రం అందుకుంటున్న శ్రీనివాస్

యైటింక్లయిన్‌కాలనీ: బీఎంఎస్ యూనియన్ ఆర్జీ–2 ఏరియా సెక్రటరీగా కాలనీకి చెందిన ఓసీపీ–3 ఫిట్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గట్టు శ్రీనివాస్‌ను నియమిస్తున్నట్లు బీఎంఎస్ రాష్ట్ర సెక్రటరీ రమాకాంత్ ప్రకటించారు. కాలనీ బీఎంఎస్ కార్యాలయంలో మంగళవారం నియామక ప్రతం అందజేశారు. యూనియన్ జనరల్ సెక్రటరీ సారంగపాణి, వడ్డేపల్లి కుమారస్వామి, హరిన్, రౌత్ రమేశ్, ప్రసాద్, మహేశ్, సతీశ్ పాల్గొన్నారు.

5న చలో కొత్తగూడెం

గోదావరిఖని: సింగరేణిలో సులభ్ కార్మికులకు మెరుగైన వేతనాలు చెల్లించాలని 5న చలో కొత్తగూడెం హెడాఫీస్ ముట్టడి నిర్వహిస్తున్నట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు ఇ.నరేశ్, రాజేశం, సారయ్య, సాంబయ్య, తిరుపతి ఉన్నారు.

టీయూసీఐ మహాసభలను విజయవంతం చేయాలి

గోదావరిఖని: స్థానిక ప్రెస్‌క్లబ్ ఆడిటోరియంలో ఈనెల 8న జరిగే టీయూసీఐ మహాసభలను విజయవంతం చేయాలని నాయకులు తోకల రమేశ్, గుజ్జుల సత్యనారాయణ కోరారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉద్యమాలకు, పోరాటాలకు నిలయంగా ఉన్న గోదావరిఖని ప్రాంతంలో రాములు లాంటి నేతలు ఎన్నో కార్మిక ఉద్యమాలు నిర్మించారన్నారు. అలాంటి గడ్డపై మొట్టమొదటి మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో నాయకులు ఆడెపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, గూడూరి వైకుంఠం, తుండ్ల శంకర్, రాయమల్లు, ఓదెలు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల వాడకం పెంచాలి

ముత్తారం: మండలంలోని మచ్చుపేట, ముత్తారం, అడవిశ్రీరాంపూర్‌లో మంగళవారం కృషివిజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే ముందస్తు ఖరీఫ్ పంటలపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కేవీకే రామగిరి ఖిల్లా శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్, కిరణ్, నిరంజన్ ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఆరుతడి ఆధునిక పంటలు, కొత్త వంగడాలు, సాగు పద్ధతుల గురించి వివరించారు. చీడపీడలు తట్టుకుని అధిక దిగుబడి ఇచ్చే విత్తనాలు విత్తుకోవాలన్నారు. రసాయనిక ఎరువుల తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకం పెంచుకోవాలని సూచించారు. అలాగే అడవిశ్రీరాంపూర్‌ను దత్తత గ్రామంగా తీసుకుంటున్నామని కేవీకే రామగిరి ఖిల్లా అధికారులు తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో తమ గ్రామాన్ని దత్తతగా తీసుకోవడం హర్షనీమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. కార్యక్రమంలో మంథని ఏడీఏ అంజని, మండల ఏవో అనూష, ఏఈవోలు హారిక, శ్రీలేఖ, మనీషా పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్

సంక్షిప్త వార్తలు

• బావిలో దూకి మహిళ ఆత్మహత్య

ఓదెల: ఓదెల గ్రామానికి చెందిన మార్క కొమురక్క(59) అనే మహిళ జీవితంపై విరక్తిచెంది బావిలో దూకి మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్ కథనం.. కొమురక్క రెండేళ్ల నుంచి పక్షవాతంతో బాధపడుతోంది. కలత చెందిన ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో చేద బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తమ్ముడు మార్క సదానందం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

• రోడ్డు ప్రమాదం.. పలువురికి తీవ్రగాయాలు

ఫెర్టిలైజర్‌సిటీ: ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్ ప్రధాన రహదారిపై ప్రగతినగర్‌లో ఆదివారం రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో దుగ్గల అరుణ్ కుమార్, సమతకారి నరసింహస్వామి, బంగారి కవినిక్, సిలివేరి అక్షయ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన బాధితులను గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రగతినగర్‌కు చెందిన దుగ్గల అరుణ్ కుమార్, విఠల్‌నగర్ చెందిన అక్షయ్‌కుమార్ పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

• 5లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

ఓదెల: మండలంలోని కొలనూర్‌లో గుడుంబా స్థావరంపై దాడిచేసి బెల్లంపానకం ధ్వంసం చేసినట్లు పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్ తెలిపారు. అందిన సమాచారం మేరకు మంగళవారం కొలనూర్‌లో ఓ మహిళ తయారుచేస్తున్న గుడుంబా స్థావరాన్ని సోదాచేసి 5లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

• ఒకరికి ఐదురోజుల జైలు శిక్ష

గోదావరిఖని: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి ఐదురోజుల జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు తెలిపారు. డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికిన ఐదుగురిని గోదావరిఖని అడిషనల్ మెజిస్ట్రేట్ వెంకటేశ్ దుర్వ ఎదుట మంగళవారం హాజరుపర్చగా రూ.8వేలు జరిమానా విధించారు. రెండోసారి డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికిన శనిగరపు సుమన్‌కు ఐదు రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు. అతడిని కరీంనగర్ జైలుకు పంపించినట్లు సీఐ పేర్కొన్నారు.

• అనుమతి లేని పాఠశాలపై ఫిర్యాదు

పెద్దపల్లిరూరల్: విద్యాశాఖ అనుమతితి లేకుండా విద్యాసంస్థను ఎమ్మెల్యే ప్రారంభించడంలో ఆంతర్యం ఏంటని, అనుమతి లేని ఇంటర్నేషనల్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని మంగళవారం జిల్లా విద్యాధికారికి, కలెక్టర్‌కు వినతిపత్రాలు అందించినట్లు ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ నుంచి అనుమతి పొందని పాఠశాలను పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు ప్రారంభించడం అనాలోచిత చర్యగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్పొరేట్ పాఠశాలకు వత్తాసు పలుకుతూ విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా పాఠశాల ఏర్పాటు చేసి అడ్మిషన్లు చేస్తున్నారని ఆరోపించారు. సదరు విద్యాసంస్థపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విభాగ్ కన్వీనర్ అజయ్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, నాయకులు అరవింద్, సాయి తేజ, సందీప్ ఉన్నారు.

• స్ఫూర్తి పురస్కారానికి శ్రీదేవి ఎంపిక

జ్యోతినగర్: వసుంధర విజ్ఞాన వికాస మండలి స్ఫూర్తి పురస్కారానికి బిల్ల శ్రీదేవి ఎంపికైనట్లు అధ్యక్షుడు చదువు వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కట్కూరి శంకర్, ప్రధాన కార్యదర్శి గుడికందుల భూమయ్య ఎంపిక ఉత్తర్వులు విడుదల చేశారు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీకి చెందిన బిల్ల శ్రీదేవి పలు సామాజిక సేవా కార్యక్రమాలు, సేవలను గుర్తించి పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈనెల 10న హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరగనున్న వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవం కార్యక్రమంలో పురస్కారం అందించనున్నట్లు పేర్కొన్నారు.


• ఉరేసుకొని వృద్ధుడు ఆత్మహత్య

ముత్తారం: ముత్తారానికి చెందిన చెక్క భూమయ్య (70) అనే వృద్ధుడు మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై వివరాల ప్రకారం.. మృతుడు తాగివచ్చి భార్యతో తరచూ గొడవ పడేవాడు. గొడవ ముదరడంతో మనోస్థాపానికి గురైన భూమయ్య ఉరేసుకొని చనిపోయాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేశ్ పేర్కొన్నారు.

• ఆయా గ్రామాల్లో గ్రామసభ

రామగిరి: మండలంలోని బేగంపేట, నాగేపల్లి, నవాబ్‌పేట గ్రామాల్లో మంగళవారం ఉపాధిహామీ పనుల గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీవో శైలజారాణి, ఎంపీవో ఉమేశ్‌కుమార్, ఈసీ లక్ష్మణ్, టీఏ సుప్రియ పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి ఆపన్నహస్తం


హామీపత్రం అందిస్తున్న కరస్పాండెంట్

ధర్మారం: నిరుపేద విద్యార్థికి నర్సరీ నుంచి పదో తరగతి వరకు ఉచితంగా విద్య అందిస్తామని మండల కేంద్రానికి చెందిన స్మార్ట్‌కిడ్స్ పాఠశాల కరస్పాండెంట్ బుధరాపు మహేందర్ హామీ ఇచ్చారు. జీవనోపాధి కోసం సౌదీ అరేబియాకు వెళ్లిన ఎండపల్లి మండలం కొత్తపేటకు చెందిన బూట్ల రాజేందర్ అక్కడే మరణించాడు. మృతుడికి ఇద్దరు చిన్నారులుండగా నీవంతిక అనే అమ్మాయికి నర్సరీ నుంచి పదో తరగతి వరకు ఉచితంగా బోధన చేస్తామని పాఠశాల కరస్పాండెంట్ మహేందర్, ప్రిన్సిపాల్ రమాదేవి విద్యార్థి తల్లికి హామీపత్రం అందించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

సుల్తానాబాద్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈవో రాజయ్య అన్నారు. మండలంలోని ఐతరాజుపల్లిలో ఎస్‌జీటీ యూనియన్ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో అన్నిరకాల సదుపాయాలు కల్పిస్తోందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలన్నారు. మాజీ ఎంపీటీసీ దీకొండ భూమేశ్, ఎస్‌జీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్, కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిషన్, సుధాకర్‌రావు ఉన్నారు.


సుల్తానాబాద్‌రూరల్: బడిబాటలో ఉపాధ్యాయులు

పర్యావరణ పరిరక్షణపై అవగాహన అవసరం

పెద్దపల్లిరూరల్: పర్యావరణ పరిరక్షణపై అందరికీ అవగాహన అవసరమని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్‌లో ప్రచార పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రతీఒక్కరు కృషి చేయాలన్నారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించాలన్నారు. కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఇంజినీర్ భిక్షపతి, అసిస్టెంట్ ఈఈ వీరేశ్, అసిస్టెంట్ సైంటిస్ట్ కనుకజ్యోతి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా పటిష్ట చర్యలు

వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వరద పరిస్థితుల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా, సన్నద్ధం కావాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో నరేందర్, డీపీవో వీరబుచ్చయ్య, డీఆర్‌డీవో కాళిందిని, ఈఈపీ గిరీశ్‌బాబు, పెద్దపల్లి రెవెన్యూ అధికారి గంగయ్య, కమిషనర్ వెంకటేశ్, ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పారిశుధ్య సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ

జ్యోతినగర్: పారిశుధ్య సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్‌ఏసీ) జె.అరుణశ్రీ అన్నారు. వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం ఎన్టీపీసీ రామగుండం టెంపరరీ టౌన్‌షిప్ ఉద్యోగ వికాస కేంద్రం మిలీనియం హాలులో నిర్వహించిన కార్యక్రమంలో నగర పాలక సంస్థ పారిశుధ్య విభాగంలో డ్రెయిన్ క్లీనర్లుగా పనిచేస్తున్న 18మందికి ఆయుష్మాన్ హెల్త్‌కార్డులను ఆమె పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వచ్చే రూ.10లక్షలకు అదనంగా ఆయుష్మాన్ హెల్త్‌కార్డ్ ద్వారా మరో రూ.ఐదులక్షల వరకు నగదు రహిత వైద్యసేవలు అందుకోవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్యసంస్థల సహకారంతో పారిశుధ్య కార్మికుల కోసం వైద్య శిబిరాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఈఈ రామన్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.


హెల్త్‌కార్డులు అందిస్తున్న అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ

ప్రజలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ముత్తారం: చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని మంథని సీనియర్ సివిల్ జడ్జి వి.భవాని అన్నారు. మండలంలోని ఓడేడ్‌లో మంగళవారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. లోక్ అదాలత్ నిరుపేదలకు అండగా పనిచేస్తుందని తెలిపారు. బార్ అసోషియేషన్ ఉపాధ్యక్షుడు రఘోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ, న్యాయవాది శశిభూషన్ కాచె, ఎస్సై గోపతి నరేశ్, పీఏపీఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, లోక్ అదాలత్ సభ్యుడు కనుకుంట్ల స్వామి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సివిల్ జడ్జి భవాని

భూభారతి ద్వారా శాశ్వత పరిష్కారం

కాల్వశ్రీరాంపూర్: రాష్ట్ర ప్రభుత్వం రైతుల శాశ్వత పరిష్కారం కోసమే భూభారతి కార్యక్రమం చేపట్టిందని ఆర్డీవో గంగయ్య అన్నారు. కాల్వశ్రీరాంపూర్, గంగారంలో మంగళవారం భూభారతి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను ఆర్డీవో సందర్శించారు. రైతుల నుంచి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. తహసీల్దార్ పుల్లూరి జగదీశ్వర్‌రావు, డీటీ శంకర్, ఆర్‌ఐలు, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని సుద్దాల, గొల్లపల్లి గ్రామాల్లో భూభరతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గొల్లపల్లిలో 40, సుద్దాలలో 17 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ బషిరోద్దిన్ తెలిపారు. నాయబ్ తహసీల్దార్ రాకేశ్, గిర్దావర్‌లు వినోద్, సమ్మయ్య పాల్గొన్నారు.

జూలపల్లి: తేలుకుంటలో తహసీల్దారు స్వర్ణ, కాచాపూర్‌లో నాయబ్ తహసీల్దారు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో తేలుకుంటలో 68, కాచాపూర్‌లో 97 దరఖాస్తులు వచ్చాయి.

ఫెర్టిలైజర్‌సిటీ: మండలంలోని ఎల్కలపల్లిలో భూభారతి రెవెన్యూ సదస్సును పాలకుర్తి తహసీల్దార్ జె.సునీత ప్రారంభించారు. గ్రామస్తులు భూభారతికి దరఖాస్తు చేసుకున్నారు. రెవెన్యూ అధికారులు సంతోష్, ఇస్తియాక్, సంతోష్, ముస్తఫా, మహేశ్వరి, ఆసిఫ్ పాల్గొన్నారు.


కాల్వశ్రీరాంపూర్: దరఖాస్తులు పరిశీలిస్తున్న ఆర్డీవో గంగయ్య

ఓదెల: మండలంలోని శానగొండ, నాంసానిపల్లెలో రెవెన్యూ సదస్సులు జరిగాయి. నాంసానిపల్లెలో 34, శానగొండలో 116 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ ధీరజ్‌కుమార్ పేర్కొన్నారు.

రామగిరి: మండలంలోని లొంకకేసారంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ సుమన్ దరఖాస్తులు స్వీకరించారు. నాయబ్ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస, గిర్దావర్‌లు మహేశ్‌బాబు, రవిశంకర్, సీనియర్ అసిస్టెంట్ సంపత్, సిబ్బంది యశ్వంత్, రాజేశ్, రాజు పాల్గొన్నారు.

ముత్తారం: మండలంలోని ఓడేడ్‌లో తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, లక్కారంలో నాయబ్ తహసీల్దార్ ఎండీ షెఫీ టీమ్ సభ్యులు దరఖాస్తులు తీసుకున్నారు.